# బాల కుటీరం

ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి



# బాలకుటీరం

బాలసాహితీరత్న (విశ్వసాహితి)

## శ్రీమతి ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి

**విశ్వసాహితి**

1-3-18/ఎ, కల్పనా థియేటర్ దగ్గర,

కవాడిగూడ, సికింద్రాబాద్.

ఫోన్ : 27533177

బాలకుటీరం
సర్వహక్కులు రచయిత్రివి

ముఖచిత్రం
**శీలావీర్రాజు**
ప్రథమ ముద్రణ
జూలై 2004
ప్రతులు 1000
వెల రూ. 40/-

**రచయిత్రి చిరునామా :**
(ప్రతులకు)
**1) ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి**
ఇ.నెం. 24-4-30/1, ‘‘సాయి కుంజ్’’
విష్ణుపురి, సఫిల్‌గూడ
హైదరాబాద్ - 500 047.
ఫోన్ నెం : 27241188
సెల్ నెం : 98661-15116

**2) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ 500 001. మరియు అన్ని బ్రాంచ్‌లలో

ముద్రణ
**వైష్ణవిలేజర్ గ్రాఫిక్స్**
బర్కత్‌పుర, హైదరాబాద్, ఫోన్ : 27552178.

# ముందుమాట

ఇటీవలి కాలంలో బాలసాహిత్యపరుల సంఖ్య మరీ తగ్గిపోతున్నది. వారు క్రమంగా ప్రౌఢరచయితలై పోవడం అందుకు కారణం కావచ్చు. కాని, బాలసాహిత్య రచనలు నిరంతరం కొనసాగవలసిందే. సాహిత్య రంగంలో వారిదే ప్రధాన భూమిక.

శ్రీమతి ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మిగారు ఈ రంగంలో ప్రవేశించి అనతికాలంలోనే కృతార్థతను పొందారు. వీరి రచనలు ఎన్నో బహుమతులకు పాత్రమైనాయి. వీరి పుస్తకాలు పలుసార్లు పునర్ముద్రణ పొందాయి. ఈ రచయిత్రి బాలసాహిత్య రచనలో సిద్ధహస్తురాలని దీనిని బట్టే విదితమవుతుంది.

పిల్లలకోసం వ్రాసిన పుస్తకాలు తొలుతగా పెద్దలను తృప్తి పరచేవిగా ఉండాలి. పెద్దలు అభిమానిస్తేనే కాని, పిల్లల వద్దకు మంచి పుస్తకాలు చేరవు. పిల్లలకు శీలసంపద, సంస్కృతి సంపద కలిగించే గురుతరమైన బాధ్యత ఈనాడు బాలసాహిత్య రచయిత్రు(త)ల మీదనే ఉంది. వాటితోపాటు విజ్ఞానం, వినోదం కలిగించాలి.

సుబ్బలక్ష్మిగారు ఉత్తమ రచయిత్రి. ఈమెకు అనుభూతి ఉంది. కల్పనాశక్తి ఉంది. రచనా నైపుణ్యం ఉందని ఈమె రచనలే స్పష్టం చేస్తున్నాయి. కల్పనాశక్తి

కంటె అనుభూతి పిల్లలమీద అధిక ప్రభావాన్ని చూపుతుంది. అనుభూతి లేని అనుకృతి, కల్పన ఇసుకతో కట్టిన గోడ వంటిదవుతుంది. ఈ రెంటిని సమపాళ్లలో పోషించినందువల్లనే సుబ్బలక్ష్మి గారి కథారచనలు పిల్లల అభిరుచికి, ఆదరణకు పాత్రమైనాయి.

పిల్లలు కూడా రసానుభూతిని పొందగలుగుతారు. తమకు నచ్చిన రచనలను చిరకాలం గుర్తుపెట్టుకొంటారు. కేవలం కథకోసం కల్పనను దృష్టిలో పెట్టుకొని, దాన్ని అనుకృతిగా పిల్లల్ని భావింపజేయడానికి ప్రయత్నిస్తే, అందులోని సజీవత్వం నష్టమైపోతుంది. రసానుభూతి అడుగంటుతుంది. మన తెలుగులో దిగుమతి అవుతున్న ఆంగ్ల కథలు చాలావరకు ఇలాంటివే.

బాలసాహిత్య రచనా ప్రక్రియలో ఉన్నతస్థాయికి ఎదిగిన శ్రీమతి సుబ్బలక్ష్మిగారు మరింత నూతనోల్లాసంతో అటు పెద్దల్ని ఒప్పించే, ఇటు పిల్లల్ని రంజింపజేసే ఉత్తమ రచనలు చేయాలనీ బాలసాహిత్యాన్ని సుసంపన్నం చేయాలనీ కోరుకుంటున్నాను. వారి కృషిని మనసార అభినందిస్తున్నాను.

"బాలబంధు" (కేంద్ర సాహిత్య అకాడమి
పురస్కార గ్రహీత)

# విషయ సూచిక


| నెం. | కథ పేరు | పేజి నెం. |
|---|---|---|
| 1. | పెద్దకోడలు - చిన్న కోడలు | 1-3 |
| 2. | జ్ఞాని, అజ్ఞాని, మూర్ఖుడు | 4-6 |
| 3. | యద్భావం తద్భవతి | 7 |
| 4. | కొరివి దెయ్యం - కోమటి బెల్లం | 8-9 |
| 5. | పెంపుడు దోషం | 10-12 |
| 6. | అత్త పొదుపు - కోడలి అదుపు | 13-15 |
| 7. | సుబ్బారాయుడి సరదా | 16-17 |
| 8. | ఉమాపతి ఔదార్యం ! | 18 |
| 9. | చిన్నారి మనసు | 19-20 |
| 10. | రంగనాధం తెలివి | 21 |
| 11. | స్వర్గానికి వచ్చినా | 22-23 |
| 12. | తీర్పు | 24-25 |
| 13. | శివరాత్రి దొంగ | 26-27 |
| 14. | మానవత్వం | 28-29 |
| 15. | చెడులో మంచి | 30-31 |
| 16. | దేవుడితో ఆట ? ! | 32-33 |
| 17. | మరుజన్మ .... ! | 34 |
| 18. | బాబా భక్తి | 35-36 |
| 19. | సమభావం | 37-38 |
| 20. | ఎంపిక | 39 |
| 21. | దానలక్ష్యం | 40-41 |
| 22. | రాజగురువు సలహా | 42-43 |
| 23. | వెంకన్న సన్యాసం | 44-45 |
| 24. | శ్రమదానం | 46-48 |
| 25. | మంచికి మంచి | 49-50 |
| 26. | వెంకమ్మ సలహా | 51-52 |



# పెద్దకోడలు - చిన్న కోడలు

కమలమ్మ కిద్దరు కొడుకులు, ఒక కుమార్తె. పిల్లలు చిన్నవాళ్ళుగా ఉండగానే ఆవిడ భర్త పోయాడు. కమలమ్మ ఎంతో కష్టపడి వాళ్ళను పైకి తెచ్చింది. ఎన్ని చేసినా నెమ్మదస్తురాలు, మంచి మనిషి అన్న పేరామెకు పోలేదు. పిల్లలు తల్లిని ఎంతో అభిమానించేవారు. అన్నింటికీ ఆమెను సంప్రదించేవారు.

కొంతకాలానికి కమలమ్మ పెద్ద కొడుక్కు పెళ్ళైంది. జానకి కాపురానికి వచ్చింది. ఆ యింట్లో ఆ రోజు నుంచీ అందరూ ప్రతి విషయానికి కమలమ్మనే కాక జానకిని కూడా సంప్రదించేవారు. తన వాళ్ళనందర్నీ వదులుకుని ఆ యింట్లో ఉండడానికి వచ్చిన జానకికి ప్రాముఖ్యత నివ్వాలని వారి ఉద్దేశ్యం. కమలమ్మ కూడా తన నిర్ణయం చెప్పే ముందు జానకిని సంప్రదించి ఆమెను ఒప్పించాకనే అమలు చేసేది.

మరి కొంతకాలానికి కమలమ్మ చిన్నకొడుక్కు పెళ్ళైంది. అరుణ కాపురానికి వచ్చింది. ఆ రోజు నుంచీ ఆ యింట్లో అందరూ ప్రతి విషయానికీ అరుణను కూడా సంప్రదించడం మొదలు పెట్టారు.

అరుణ చదువుకున్న పిల్ల తెలివైనది. పొదుపరి. ఆమె యిచ్చే సలహాలు ఎంతో ప్రయోజనకరంగా ఉండడం వల్ల కమలమ్మ కూడా క్రమంగా అన్ని నిర్ణయాలూ ఆమెకే వదిలిపెట్టసాగింది. ఇంట్లో పిల్లలు అరుణ సలహాలనే పాటించసాగారు.

ఇది బాగానే ఉంది కానీ జానకకి ఆ యింట్లో తన ప్రత్యేకత తగ్గిపోతోందని బాధ కలిగింది. అరుణ యిచ్చే సలహాలను కాదందామంటే వీలు పడేలా లేవు. అందుకని మంచి సమయం చూసి అరుణను దెబ్బతీయాలని ఎదురుచూస్తోంది. అనుభవజ్ఞురాలైన కమలమ్మ పెద్ద కోడలిలో మొదలైన అసంతృప్తిని కనిపెట్టింది. అది పోగొట్టడానికి తగిన సమయం కోసం ఆవిడ కూడా ఎదురుచూస్తోంది.

పెద్ద కోడలు వచ్చేక అత్తా కోడళ్ళిద్దరూ చెరొకపూటా వంట చేసేవారు. అరుణ వచ్చేక, "మేమిద్దరమున్నాం కదా అత్తయ్యా ! మీరు విశ్రాంతి తీసుకోండి. మేము రోజు విడిచి రోజు ఒకరి తర్వాత ఒకరు వంట చేస్తుంటాం. ఆ విధంగా మాకూ విశ్రాంతి లభిస్తుంది" అంది. ఈ ఏర్పాటు ఇంటిల్లిపాదికీ నచ్చింది. ఆడపడుచు విశాల తన వీలును బట్టి వదినెలకు వంటలో సాయం చేస్తుండేది.

సమయం కోసమెదురుచూస్తున్న జానకి సంక్రాంతి పండుగ కోసం ఎదురుచూస్తోంది. సంక్రాంతి నాడు అరిసెలు చేయడం ఆ యింటి సంప్రదాయం. ఎప్పుడో ఒకసారి మాటల సందర్భంలో తనకు అరిసెలు చేయడం రాదని అరుణ చెప్పింది. వరుస ప్రకారం సంక్రాంతి నాడు జానకే వంట చేయాలి. తన తెలివి ఉపయోగించి ఆ వంతు అరుణకు వచ్చేలా చేస్తే అప్పుడు అరుణ అరిసెల గురించి తన సలహాయే తీసుకుంటుంది. అందరికీ తన ప్రత్యేకత తెలుస్తుంది. అరిసెలు చేయడమే తెలియదా అని అందరి ముందూ అరుణను ఎద్దేవా చేయవచ్చు.

అరుణ పుట్టిల్లు ఆ ఊరే. ఒక రోజున అరుణ తల్లికి జ్వరం వచ్చినట్లు కబురు తెలిసింది. వంట చేసి తల్లిని చూడబోవాలనుకుంది. ఆ రోజు వంట తను చేస్తాననీ, తన వంతు అరుణ మరో రోజు చేయవచ్చుననీ ఆత్మీయత ఒలకబోస్తూ కబుర్లు చెప్పింది. జానకి మంచి మనసుకు అరుణతో పాటు ఇంటిల్లపాదీ కూడా మెచ్చుకున్నారు.

ఆ విధంగా సంక్రాంతి వంట అరుణకు పడింది. సంక్రాంతినాడు అరిసెలు కనీసం రెండు రోజులు ముందుగా చేసి ఉంచుకోవాలి. అరుణ తనను అడుగుతుందేమోనని జానకి ఎదురుచూసింది కానీ అలాంటిదేం జరుగలేదు. జానకి ఉండబట్టలేకపోయింది. ఆరోజు రాత్రి ఇంటిల్లపాదీ హరికథా కాలక్షేపానికి వెడితే జానకి వెళ్లలేదు. ఆ సమయంలో గుట్టు చప్పుడు కాకుండా అరిసెలు చేసి ఎవరికీ తెలియకూడదని అటక మీద దాచి పెట్టింది.

సంక్రాంతి పండుగ వచ్చింది. అందరూ పండుగ హడావుడిలో ఉన్నారు. అరుణ వంట పనిలో ఉంది. అయితే ఎక్కడా అరిసెలు చేస్తున్న జాడలేదు. అంతవరకూ అరిసెలు చేయలేదు. అప్పుడు చేయడం లేదు. అరిసెలు లేకపోతే మగాళ్ళు చాలా గొడవ చేస్తారు. అసలు అత్తగారు కూడా ఊరుకోదు. అరుణ ఏం చేస్తుందో - పోనీ అంటే వచ్చి తనను అడుగలేదు.

కాసేపటికి విస్తళ్ళు వేసారు. వడ్డన మొదలయింది. అది పూర్తి కాగానే, "అరిసెలేవీ?" అన్నాడు పెద్ద కొడుకు. అరుణ మాట్లాడలేదు. "అరిసెలు లేకపోతే ఇప్పుడెలా ?" అన్నాడు చిన్న కొడుకు. అరుణ మాట్లాడలేదు. జానకి మనసులో ముసిముసిగా నవ్వుకుంది. వాళ్ళ భోజనాలు పూర్తయ్యేలోగా తను అటక మీంచి అరిసెలు తీయాలనుకుని అక్కణ్ణించి కదిలింది నిచ్చెన కోసం.

అప్పుడే ఆ యింట్లోకి అడుగుపెడుతున్న అరుణ తల్లి ఎదురయింది జానకికి. ఆవిడ, "భోజనాలకి కూర్చున్నారటే అమ్మాయ్" అంది. చేతిలో అరిసెల బుట్ట, పళ్ళు, బట్టలు ఉన్నాయి. జానకి ఏదో అనబోతుండగా వెనుక నుంచి అరుణ వచ్చి తల్లి చేతిలోని సామానందుకుని, "అమ్మ సారెతో పాటు అరిసెలు కూడా తెస్తానంది. లేకుంటే నిన్ను అడగాలనుకున్నాను" అంది.

"ఈ విషయం నువ్వు ముందుగా చెప్పాల్సింది. మొన్న రాత్రి నేను అరిసెలు చేసి అటక మీద ఉంచాను" అంది జానకి.

అప్పుడే అలా వచ్చిన కమలమ్మ, "అరిసెలు చేసే ముందు నువ్వొ చిన్నదానితో ఒక మాట అని ఉంటే సరిపోయేది. పోనీలే - ఈ ఏడాది అరిసెలు రెట్టింపు తిందాం" అంది. తీరా అటక మీంచి అరిసెలు తీసి చూస్తే అవన్నీ ఎలకలు కొరికేసి ముక్కలు ముక్కలైపోయాయి. ఆడపడుచు విశాల నవ్వుతూ, "మనింట్లో ఈ ఏడాది మనుషులతో పాటు ఎలుకలు కూడా సంక్రాంతి జరుపుకున్నాయి" అంది. అంతా నవ్వేశారు. జానకి ముఖం చిన్నబోవటం చూసి కమలమ్మ విశాలని మందలించింది.



తన అక్కసు వల్ల ఖర్చుకూ ఖర్చు అయ్యింది, అనవసరంగా శ్రమ పడింది, ఫలితమూ దక్కలేదు అని గ్రహించిన జానకి ఆరోజు నుంచీ అరుణతో మనసు విప్పి మాట్లాడుతూ అరమరికలు లేకుండా మసలడం మొదలు పెట్టింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2111**

* * *